

# ప్రణయరోజాలు

★ చెరుకూరి రాధాకృష్ణమూర్తి ★

సాయంత్రం అయిదు గంటలయింది. పడమటి వైపు కిటికీలోంచి అస్తమిస్తూన్న సూర్య కిరణాలు గదిలోకి ప్రవేశించి ఆవిడ ముఖంమీద నృత్యం చేస్తున్నాయ్ అనూరాధ అద్దంముందు నిల్చొని జడ సవరించుకుంటూంది సహజంగా సౌందర్యవతి అయినది అనూరాధ. ఆలేత నీలి రంగుచీర దానికి సరిపోయిన రవిక ఆవిడ అందాన్ని ఇనుమడింప జేశాయి. తన సౌందర్యానికి తనే ముగ్ధురాలై కిలకిలా నవ్వుకుంది అద్దంలో తన ప్రతిబింబాన్ని ఓసారు తిలకించి సిగ్గుపడి పక్కకు తొలిగింది- తను ఇంతకుముందే సేకరించి పెట్టుకున్న గులాబిపూలను తలలో తురుముకొని సోఫాలో పడుకుండి ప్రేమగీతాలు పాడ నారంభించింది.

అసలు అనూరాధకు గులాబి పూలంటే చాలా ఇష్టం. బహుశాగైరు అనుకోవచ్చు పూలమీద మమకారం స్త్రీలకు సహజమేకదా అని—అనూరాధకు గులాబి పూలమీద అభిలాషా ఆదరమూ ఇంకో తరగతికి చెందినది. ఈ ప్రపంచంలో మానవులందరికీ ఏవో కొన్ని విశిష్టత గలిగిన కోర్కెలు, వింత ఆశయాలూ, ఒక్కొక్కవ్యక్తి మనస్తత్వాలను ఆధారం చేసుకొని వారి గుణగణాల్లో ప్రతిఫలించడం మనఅందరికీ తెలిసిన విషయమే. ఇదేవిధం అనూరాధకూ గులాబి పూలకూ సన్నిహిత సంబంధం పుట్టుకతోనే సంక్రమించిందనవచ్చు- లేకలేక పుట్టినపిల్ల, పైగా తల్లిలేనిబిడ్డను మొదటినించీ అభిమానాదరాలతో అసమాన వాత్సల్యంతో పెంచుతున్నారు ఖర్శే గారు- ఆవిడకిష్టమేదో అప్రియమేదో కనుగొని ఆవిడను సంతృప్తి పరచటంలో అతనికో సరదా ముఖ్యంగా ఆవిడకు గులాబిపూలమీద గల అభిలాషను తెలుసుకొని చుట్టుపక్కల గ్రామాల నించీ ఎప్పుడూ ఆవిడకు గులాబీలు తెప్పించి సంతోష పెడుతూంటాడు.

గోడమీని గడియారం స్వరపేటికను సవరించింది అనూరాధ తుళ్ళిపడింది; వాకిట్లోతలుపు తెరుచుకుంది వస్తూన్న నారాయణకు లేచిస్వాగతమిచ్చింది అనూరాధ

నారాయణ ఒక్కమారు గుడ్లురిమి చూచాడు. ఏమీపలక్కుండా తలుపుతీసుకొని వచ్చినదారినే వెళ్ళిపోయాడు. ఇదంతా చూస్తున్న అనూరాధ విస్తుపోయి ప్రతిమలా నిలుచుంది మళ్ళీ తేరుకొని వాకిట్లోకొచ్చి చూస్తే ఏముంది? అతనెప్పుడో వెళ్ళిపోయాడు గదిలోని మడతకుర్చీ కిస్కిటితో తెరిచిపోయింది

నారాయణకు మనసు పరిపరివిధాలా పోతుంది. అయినా తనతప్పేమి ఆవిడతో ఎప్పుడైనా తను ఆసంగతినిగూర్చి హెచ్చరించ లేదుగదా మరి ఆవిడ తప్పేముంది అని మళ్లీ మనసుకు సమాధాన పెట్టుకున్నాడు-

యథావిధిగా నారాయణకూ అనూరాధకూ రాకపోకలు సాగిపోతున్నాయ్- ఆనాడు ఎందుకలా వెళ్ళిపోయావని ఆవిడ అడగనూలేదు. అన

లరగ దలమకోలేదు- ఆమె ఆరగానికి అతను కొంచం మనశ్శాంతి పొందేదుకూడా-

చిలకా గోరింకలకూ ఎడబాటు తప్పని సరి అయింది. నారాయణకు మద్రాసు బదిలీ అయింది. దేహాలు వేరైనా మనసులొకటేయని ఇద్దరూ ఒకరొకరికి నచ్చజెప్పుకున్నారు ప్రియురాలి సెలవుగైకొని నారాయణ మద్రాసు చేరుకున్నాడు.

సాయంత్రం నారాయణగది అప్పుడే ఆఫీసునుంచి వచ్చాడు కాళ్ళు డ్రెస్సుకూడా మార్చకుండా కుర్చీలో కూలబడి ఆలోచిస్తున్నాడు నారాయణ ఇన్నాళ్లనించీ రెండు తనకు వారానికొకసారి అయినా జాబు వ్రాసేది ఆదేమి చోద్యమో ఇప్పుడు తను వ్రాసిన మూడుజాబులకూ జవాబు లేదు. వస్తుందనే ఆశకూడా దిగజారి పోతూంది.

తను వస్తున్నానని టెలిగ్రాం ఇచ్చాడు. సాయంత్రం ఏమనుకొన్నాడో ఏమో. తనఇష్టాయిష్టాలకు తిలోదకాలిచ్చి అయినా తనముద్దుగుమ్మను తృప్తిచేయాలను కొన్నాడు తెగించి ఒకపంచ గులాబిపూలు కొని భద్రపరిచాడు పుట్టిందిమొదలు గులాబి పూలంటే అతలకి తగని అసహ్యం. అవిచేతుల్లో వున్నంతసేపూ పట్టిమిత్రుణ్ణయినా పరమ శత్రువుగా పరిగణించే తను ఇక్కడ ఇలా ... అతనికే విచిత్రమైంది తనలోతానే నవ్వుకున్నాడు

స్టేషనుకుపోయి టాక్సీలో కూర్చోడంతో ... లోప ... ప్రతి ... ఎనలేని మధుర దృశ్యాలను చిత్రింపసాగాడు

వాకిట్లో నిశ్శబ్దం అతణ్ని వెక్కిరించింది. టాక్సీవాడికి డబ్బిచ్చి లోపల అడుగు పెట్టాడు.

గదిలో మూలమంచంలోపరుండి వెక్కివెక్కి ఏడుస్తూ ... ఒక అంద విహీనురాలైన ... నారాయణ ఈ దృశ్యాన్నిచూసి విస్తుపోయాడు సంగతేమిటని అనూరాధను బుజ్జగిస్తూ అడిగాడు

"ఈఅంద విహీనురాలికి మీతో మైత్రి ఇంత టితో " పట్టని దుఃఖంలో మిగతామాటలు మునిగిపోయి ఏడుపు మాయమైంది.

నారాయణ ఆవిడ కళ్ళు తుడుస్తూ చెప్పాడు పిచ్చిపిల్లా ఎందుకలా ఏడుస్తావు! నీవు అందం పోయింది అంత మాత్రాన నిన్ను విడనాడుతానా ప్రేయసీ! నీవే నా ప్రేమ సామ్రాజ్యానికి అధిపతివి"

పిల్లిపిల్లలా ప్రణయమార్గుల సవరించాయ్.

నారాయణ ఆపొట్లాన్ని కిటికీలోంగుండా పారేశాడు—

"మన కర్మమిట్లా తెల్లారింది లేకుంటే ఆవిడకీ పాడురోగమొచ్చి వెంట్రుకలేం ఎందుకు రాలిపోవాలి" అని ఆ గులాబిపూలు డ్రైన్‌లో లబ లబ మొత్తుకుంటున్నాయ్-

# నిరాశ!

★ మంత్రిప్రెగడ భావనారాయణ ★

నాకు నా కౌనకూ నడిమి సంద్రముజూపి
నా లచ్చి గతనాలనవ్వు నవ్వింది॥ నాకు॥
అద్దరికి ఇద్దరికి అడ్డుగడిలేదంచు
గెద్దలా గిరిరింది గంతు వేసింది॥

* * *

అలకలే ... కలవరించింది
... ... ,
... ... ...
... ... ॥ నాకు॥

* * *

ఇసుక ... కలగా ... ంది
ఎసక ... బుద్ధి ... మున్నాది
జాబిల్లి ... చులాడగా,
నిక్కి సిగ్గుచు తొక ముక్క లా గాడింది॥ నాకు॥

* * *

నావలో కూర్చుంట నష్టమన్నాది
తోవలో నావంక తొంగిచూచింది,
జంటపికుట గొప్పతంటరా యని చెల్పి,
మసిబూసి మాయాల మంటగొల్పింది॥ నాకు